## క్లుప్తంగా

### 31న వార్షికోత్సవం

సిరిసిల్ల: అవతార్ మెహెర్‌బాబా ఆశ్రమంలో ఈనెల 31న 26వ వార్షికోత్సం నిర్వహిస్తున్నా మని ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు గజభీం కార్ నారాయణ శనివారం తెలిపారు. సిరిసిల్ల -వేములవాడ పట్టణాల మధ్య అగ్రహారం తెట్టెకుంట వద్ద ఆశ్రమంలో అవతార్ మెహెర్ బాబా వార్షికోత్సవ వేడుకలు జరుగుతాయ న్నారు. జిల్లాలోని భక్తులు హాజరై వేడుకలను విజయవంతం చేయాలన్నారు.

### కార్మికుల వేతనం పెంచాలి



వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

బోయినపల్లి: ప్రభుత్వం మధ్యాహ్న బోజన కార్మికులకు రూ.10 వేల వేతనం అందించాలని మిడ్‌డే మీల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎంఈవో కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందించారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలుచేయాలన్నారు. ఈ నెల 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాల న్నారు. నడిగొట్టు లక్ష్మి, నర్సవ్వ, ఐలవ్వ, వీరవ్వ, భారతి, అంజవ్వ, నరేశ్, వెంకటేశ్, మమత, రజిత, బాలమ్మ, తదితరులు ఉన్నారు.

### పంటల పరిశీలన



శాంతినగర్‌లో దెబ్బతిన్న వరిపంటను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వీర్నపల్లి: మండలంలోని శాంతినగర్‌లో శుక్రవారం కురిసిన అకాలవర్షంతో దెబ్బతిన్న వరి పంటలను ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధైర్య పడొద్దని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానన్నారు. ఇక్కడ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, డైరెక్టర్ సంతోష్ నాయక్, చంద్రమౌళి, నర్సింగం, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు ప్రకాశ్‌నాయక్, నాయకులు దేవేందర్, సంతోష్, రాజు, మోహన్ ఉన్నారు.

### బీసీలకు రిజర్వేషన్ పెంపుపై హర్షం

వేములవాడఅర్బన్: ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ పెంచడాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు అన్నారు. వేములవాడ మండలం అగ్రహారంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నేరవెర్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం భట్టివిక్రమార్క, మంత్రి పోన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

### 25న తైబజార్ వేలం

ముస్తాబాద్: మండలకేంద్రంలో మేజర్ పంచాయతీ తైబజార్ వేలాన్ని ఈనెల 25న నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల కాంట్రాక్టర్లు నిర్ణీత రుసుం చెల్లించి, తైబజార్ వేలంలో పాల్గొనవచ్చన్నారు. ఏప్రిల్1 నుంచి మార్చి 31 వరకు ఏడాది పాటు తైబజార్ వసూలు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.

### దుమాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

ఎల్లారెడ్డిపేట: దుమాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్తులు శనివారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు వినతిపత్రం అందించారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డిపో మేనేజర్‌కు ఆదేశాలు జారీచేశారు. దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

### విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్ మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు శనివారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దృష్టిలోపం నివారణకు కళ్లద్దాలు అందించినట్లు ప్రిన్సిపాల్ నరసింహరాజు తెలిపారు. వైద్యులు అఖిల్, పవిత్ర, అరుణ వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### బీడీ కార్మికులకు రూ.4వేల పింఛన్ ఇవ్వాలి

బోయినపల్లి: ప్రభుత్వం హామీ మేరకు మహిళా బీడీ కార్మికులకు రూ.4వేలు పింఛన్ అందించాలని చూడాలని మండలంలోని బూర్గుపల్లిలో సీపీఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్ ఆధ్వర్యంలో పలువురు మహిళలు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఇక్కడ మహిళా బీడీ కార్మికులు గంగిపెల్లి జ్యోతి, ఝాన్సీ, సునీత, లక్ష్మి, భాగ్య, మణెవ్వ, రాధ తదితరులు ఉన్నారు.

# ఎండకు టోపీ పెట్టేద్దాం

- మార్కెట్లో వెరైటీ క్యాపులు
- విభిన్న మోడళ్లలో లభ్యం
- వ్యాపారులకు వేసవి ఉపాధి



సిరిసిల్లటౌన్: మార్చిలోనే ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం పదకొండు దాటిందంటే బయట తిరగలేని పరిస్థితి. ఉద్యోగ రీత్యా..చదువుల నిమిత్తం వివిధ శుభకార్యాలకు వెళ్లడం తప్పని సరైన వారు ఎండా, వానా లెక్క చేయకుండా బయటకు వెళ్తుంటారు. ఇలాంటి వారు ఉపశమనం కోసం ఎండకుటోపీ ఉపయోగిస్తున్నారు. చిరు వ్యాపారులు వేసవిలో ఉపాధి పొందుతున్న వైనంపై సండే స్పెషల్ కథనం..

సండే స్పెషల్

### సీజనల్ ఉపాధి

మండుటెండలు ఉక్కపోతే కాకుండా బయట తిరిగే వాళ్లతో టోపీల వినియోగం పెరగడంతో చిరు వ్యాపారులకు సీజనల్ ఉపాధి దొరుకుతుంది. పట్టణంలోని గాంధీచౌక్, పెద్దబజార్, మార్కెట్ ఏరియా, మున్సిపల్ రోడ్, కలెక్టర్ ఆఫీస్ రోడ్, పాతబస్టాండ్, కొత్తబస్టాండ్‌తో పాటు సిరిసిల్ల నుంచి కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారులపై స్టాళ్లలో టోపీలు విక్రయిస్తున్నారు. కాటన్ గుడ్డతో తయారయ్యే క్యాపులతో పాటుగా ఉన్ని, లెదర్, సిల్క్‌తో తయారైన క్యాపులు వివిధ డిజైన్లలో ఆకట్టుకుంటున్నాయి. ఆన్‌లైన్‌లో లభించే దేశీయ, విదేశీయ బ్రాండులు కూడా సిరిసిల్ల మార్కెట్లో విరివిగా అమ్ముతున్నారు.

### వెరైటీల్లో క్యాప్స్..

ఎండకు రక్షణగా ఉండే క్యాప్స్ వినియోగం పెరిగింది. గతంలో యువకులు ఎక్కువగా ధరించే వారు. ఇప్పుడు మహిళలతోపాటు అన్ని వయస్సుల వారు ఎండ నుంచి రక్షణ కోసం టోపీలు ధరిస్తున్నారు. కొంతమంది యువత మాత్రం టోపీలు పెట్టుకోవడం ట్రెండ్‌గా భావిస్తూ వాడుతున్నారు. కాటన్, లెదర్, ఫైబర్, కాటన్, మల్టీమెటీరియల్‌తో తయారైన టోపీలు వేలాది రకాల్లో అందుబాటులో ఉన్నాయి. కిడ్స్, మెన్స్, ఉమెన్స్, యూత్‌ను ఆకట్టుకునేలా లే'టేస్ట్'గా మోడల్స్‌లో క్యాపులను వ్యాపారులు ఢిల్లీ, హైదరాబాద్, కలకత్తా నగరాలనుంచి తెప్పిస్తున్నారు.

### మామూలు నుంచి బ్రాండెడ్

సాధారణ రకం టోపీల నుంచి ఇంటర్నేషనల్ బ్రాండెడ్ టోపీలు పట్టణంలోని మార్కెట్లో లభిస్తున్నాయి. ఆదిదాస్, యూఎస్‌పోలో, ఆల్పెనీస్టార్స్, ఎనిమల్, బ్రెయిలీ, బార్బర్, నైక్, లీ, వంటి బ్రాండెడ్ టోపీలతో పాటు సాధారణ కంపెనీలకు చెందిన క్యాపులు వెరైటీ మోడల్స్‌లో దొరుకుతున్నాయి. బ్రాండెడ్ క్యాపులు రూ. 500 మొదలుకొని రూ. 5వేల వరకు, మామూలువి రూ.50 మొదలుకొని రూ. 400 వరకు ధరలు పలుకుతున్నాయి. ఆరురకాల్లో ఉండే టోపీలు బేస్‌బాల్ టోపీ, ఫుల్‌క్యాప్, సన్‌హ్యాట్, ఫెడోరా, ట్రక్కర్‌క్యాప్ వంటి అన్ని రకాలను అవసరమైతే బైఆర్డర్ ద్వారా వ్యాపారులు తెప్పించి కస్టమర్లకు ఇస్తున్నారు.

### అమ్మకాలు పెరిగాయి



లోకల్ బ్రాండ్స్‌తో పాటు అన్ని వెరైటీల్లో బ్రాండెడ్ క్యాపులు తెప్పించాం. వేసవిలో టోపీల వినియోగం ఎక్కువగా ఉంటోంది. హైదరాబాద్ వంటి నగరాల్లో లభించే క్యాపులు ఇప్పుడు సిరిసిల్లలో కూడా లభ్యత కావడంతో వినియోగదారుల నుంచి ఆదరణ ఎక్కువైంది. బ్రాండెడ్‌తో పాటు సాధారణ మోడళ్లలో క్యాపులు అమ్మకాలు పెరిగాయి. రెండు నెలలు సీజన్ ఉంటుంది.

– సిరిమల్ల మహేశ్, టోపీల వ్యాపారి

### ఎండకు రక్షణ, స్టైలిష్‌గా



వేసవిలో మార్కెట్లో వివిధ రకాల క్యాపులు లభిస్తున్నాయి. నాణ్యత బట్టి ధరల్లో విక్రయిస్తున్నారు. ఇంటర్నేషన్ బ్రాండెడ్ క్యాపులు కూడా విరివిగా దొరుకుతున్నాయి. వేసవిలో రక్షణతో పాటు, స్టైలిష్‌గా కనిపించేలా టోపీలు వినియోగిస్తున్నారు. రీజనేబుల్ ధరలకే వ్యాపారులు అమ్ముతున్నారు. ఆన్‌లైన్‌లో లభించే మోడల్స్ అదే ధరల్లో నేరుగా కొనుక్కోవచ్చు.

– ఇప్పనపల్లి సాయికుమార్, సిరిసిల్ల

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి



రక్తదానం చేస్తున్న కమిషనర్ అన్వేష్

వేములవాడరూరల్: ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో భాగంగా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సినారె కళామందిర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలన్నారు. సమాజ సేవలో భాగంగా యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డా.చీకోటి సంతోష్‌కుమార్, రూరల్ సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై మారుతి, యువ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గొడిశెల రాజశేఖర్, అధ్యక్షుడు గొడిశెల తిరుపతి, ఉపాధ్యక్షుడు బొంగాని శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, దూలం రామ్ కుమార్, గణేశ్, హేమంత్, ప్రశాంత్, రాకేశ్, రాహుల్, రక్తదాతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం-ఒకే ఎన్నికతో ప్రగతికి బాటలు

- బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ



మాట్లాడుతున్న బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లపు అన్నపూర్ణ

రుద్రంగి: ఒకే దేశం..ఒకే ఎన్నిక ద్వారా దేశ ప్రగతికి మేలు జరుగుతుందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లపు అన్నపూర్ణ, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ పేర్కొన్నారు. రుద్రంగిలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం–ఒకే ఎన్నిక విధానం అమలు చేసేందుకు ఈ బిల్లును రూపొందించిందన్నారు. దీనిపై పోలింగ్ బూతుల వారిగా ప్రచారం చేయాలని కోరారు.

**పార్టీలో చేరికలు**

బీజేపీలో మండల కేంద్రానికి చెందిన మహిళలు భారీగా చేరారు. తాళ్లపల్లి లలిత, తీగల లక్ష్మి, నేవూరి నవీన, భూక్య రంజిత, బానోత్ లలిత పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అల్లూరి అశోక్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బోయిని రాజు, తాళ్లపల్లి బాలకిషన్ రావు, కర్నవత్తుల వేణు, నేవూరి కిషన్, పెద్ది శ్రావణ్, అల్లూరి రవీందర్‌రెడ్డి, పండుగు గంగాధర్, మంచె వసంత్, గసికంటి వెంకటి, అక్కెనపల్లి నర్సింగారావు, పడాల గజానంద్, భూక్యా నరేశ్, భూక్యా ప్రశాంత్, నేవూరి శేఖర్, నేవూరి శ్రీను పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ముస్తాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు మాదిగలు, ఉపకులాలు రుణపడి ఉంటారని తుర్కపల్లి మాజీ సర్పంచ్ కాశోల్ల పద్మ అన్నారు. తుర్కపల్లిలో ఎస్సీవర్గీకరణ విజయోత్సవాలు శనివారం నిర్వహించారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేశారు. అంబేడ్కర్ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేశ్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు నాగరాజు, అంకని భాను, కాశోల్ల దుర్గప్రసాద్, అశోక్, ఎల్లం, బాలయ్య, రాజనర్సు, రంజిత్, లింగం, దేవదాస్, నర్సింగం, శేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఫిర్యాదు

- సోషల్‌మీడియాలో బెదిరింపులపై నిందితుడి అరెస్టు

ముస్తాబాద్: పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేయడమే కాదు, గ్రామ సోషల్ మీడియాలో బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. మండలంలోని పోతుగల్ తండాకు చెందిన ముడావత్ బలరాంనాయక్ ఓ కేసు విషయంలో జైలుకు వెళ్లివచ్చాడు. ఆ సమయంలో అయిన ఖర్చులు రూ.50వేలు ఇవ్వాలంటూ అదే గ్రామానికి చెందిన వ్యక్తిపై తండా పెద్ద మనుషులకు ఫిర్యాదు చేశాడు. పెద్ద మనుషులు అసలు విషయం తెలుసుకుని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, బలరాం ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పెద్ద మనుషులపైనే ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుపత్రం, పోలీస్‌స్టేషన్ వద్ద తాను ఉన్న ఫొటోలను తండా గ్రామ సోషల్‌మీడియా గ్రూప్‌లో వైరల్ చేశాడు. తనకు రూ.50వేలతోపాటు రూ.లక్ష ఇవ్వాల్సి వస్తుందంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని తండావాసులు ఫిర్యాదు చేశారు. తప్పుడు ఫిర్యాదు ఇస్తూ.. సోషల్‌మీడియాలో బెదిరింపులకు పాల్పడ్డ బలరాంపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## రోడ్డు పనులు పరిశీలన

సాక్షి స్పందన

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాలగ్రామం నుంచి అక్కపల్లి వరకు నిర్మించిన తారురోడ్డు నాణ్యతా ప్రమాణాలపై చర్యలకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్ శనివారం ఆదేశాలు జారీచేశారు. రోడ్డు నిర్మాణంలో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని శనివారం 'సాక్షి'లో వచ్చిన కథనంపై పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించారు. పనులు పరిశీలించి నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

### ఇసుకకు అనుమతించాలి



తహసీల్దార్ మహేశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ట్రాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు

సిరిసిల్ల: స్థానిక అవసరాలకు సిరిసిల్ల మానేరు వాగులో ఇసుకకు అనుమతించాలని పట్టణ ట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాటి రాజ్‌కుమార్ తహసీల్దార్ మహేశ్‌కుమార్‌ను కోరారు. సిరిసిల్ల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టగా శనివారం ఘనంగా సన్మానించారు. వేసవి దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఇసుక రవాణాకు అనుమతించాలని ట్రాక్టర్స్ యూనియన్ ప్రతినిధులు కోరారు. నిబంధనల మేరకు ఇసుక పర్మిట్లు జారీ చేస్తామని తహసీల్దార్ తెలిపారు. ఇక్కడ ట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మారుపాక శ్రీనివాస్, బోనాల రమేశ్, బల్యాల శ్రీకాంత్, బూర తిరుపతి, తడుక సత్యం తదితరులు పాల్గొన్నారు.

### దాడి చేసిన వ్యక్తులపై కేసు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన మునిగే శంకర్, మునిగే దేవయ్యలపై అకారణంగా దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. మునిగే శంకర్ శుక్రవారం రాత్రి సమయంలో మూత్ర విసర్జన చేస్తుండగా అదే గ్రామానికి చెందిన మునిగే బాలమల్లయ్య అకారణంగా బూతులు తిట్టాడు. దీనిపై శంకర్ అన్న దేవయ్య ప్రశ్నించగా.. శంకర్‌తోపాటు అతని అన్న దేవయ్యపై బాలమల్లయ్య కొడుకులు శివాజీ, విష్ణు లు దాడి చేశారు. దీన్ని గమనించిన శంకర్ భార్య భాగ్యలక్ష్మి, చెల్లె మంజుల, వదిన అమృతలు అడ్డుకునేందుకు ప్రయత్నించగా వారిపై కూడా దాడి చేశారు. ఈమేరకు బాధితుడు శంకర్ ఫిర్యాదుతో దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

**మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై..**

ముస్తాబాద్: మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా దొమకొండకు చెందిన కుమ్మరి సత్యనారాయణ (33) సదరు మహిళకు వరసకు సోదరుడు. మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సత్యనారాయణపై ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

### ఇద్దరు యువకులు బైండోవర్

వేములవాడరూరల్: వేములవాడ మండలం వట్టెంలకు చెందిన మొగిలి కరుణాకర్ గ్రామంలోని చర్చి వద్ద ప్రజలకు ఇబ్బంది కలిగించడం, నూకలమర్రి గ్రామానికి చెందిన దొంతుల సంజీవ్ గ్రామంలో మద్యంతాగి బెదిరింపులకు పాల్పడడంతో ఇద్దరిని తహసీల్దార్ అబుబాకర్ ఎదుట శనివారం బైండోవర్ చేసినట్లు ఎస్సై మారుతి తెలిపారు. బైండోవర్ అతిక్రమిస్తే రూ.లక్ష జరిమానా విధిస్తామన్నారు.

### పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వీర్నపల్లి: మండలంలో కురిసిన అకాలవర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట చేతికొచ్చే సమయంలో అకాలవర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించాలని, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.



ముస్తాబాద్: ముస్తాబాద్ ప్రధాన రహదారి వెంట ఉన్న మురుగు కాల్వ చెత్తతో నిండిపోయింది. కొత్త బస్టాండ్ నుంచి కామారెడ్డి రోడ్డులో పెట్రోల్ బంకు ఎదుట మురుగు కాలువ పూర్తిగా మట్టి, చెత్తతో నిండగా ఎగువ నుంచి వచ్చే మురుగు ఒకేచోట నిలిపోయింది. వానాకాలంలో మురుగుకాలువ శుభ్రంగా లేకపోవడంతో రోడ్డుపైకి వరద నీరు వచ్చి చేరుతోందని ప్రజలు వాపోతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : రమేశ్, పంచాయతీ కార్యదర్శి, ముస్తాబాద్, సెల్‌నెంబర్: 9866964956

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

## అప్రజాస్వామిక అరెస్టులు



వేములవాడ: పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు



ఇల్లంతకుంట: పోలీసుల అదుపులో బీఆర్‌ఎస్‌వీ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

వేములవాడ: రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వస్తే ఇందిరమ్మరాజ్యంలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ఉండవని చెప్పి పదే పదే బీఆర్‌ఎస్ విద్యార్థి నాయకులను అరెస్టు చేయిస్తున్నారని ఆ పార్టీ నాయకులు నిమ్మశెట్టి విజయ్, పోతు అనిల్‌కుమార్, నరాల శేఖర్, సందీప్, పర్వేజ్ విమర్శించారు. ఈ ప్రభుత్వం తీరును ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న బీఆర్‌ఎస్వీ నాయకులను అర్ధరాత్రి అరెస్టులు చేయడం బాధాకరమన్నారు. విద్యార్థి పోరాటాలను పోలీసులతో అణచివేయాలని చూస్తున్నారన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని బీఆర్‌ఎస్‌వీ నాయకులు, ఏఐఎస్‌ఎఫ్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడిస్తారన్న సమాచారం మేరకు బీఆర్‌ఎస్ మండల యువజన విభాగం మండల అధ్యక్షుడు బుర్ర సూర్య గౌడ్, యువజన నాయకులు ఎంద్రచందన్, గుంటి మధు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఏఐఎస్‌ఎఫ్ కార్యదర్శి మంద అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు పెండ్యాల ఆదిత్య, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బండారి చందు,లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తంగళ్లపల్లి: మండలానికి చెందిన బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్‌ఎస్వీ) నాయకులను తెల్లవారు జామున పోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముట్టడిస్తారన్న సమచారం సమాచారంతో ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో చీమల ప్రశాంత్ యాదవ్, బొలవేని ఎల్లం యాదవ్, పొ న్నాల చక్రపాణి, నందగిరి భాస్కర్ గౌడ్ ఉన్నారు. వారిని మాజీ ఎంపీటీసీ కోడి అంతయ్య పరామర్శించి సంఘీభావం తెలిపారు.

### నీటి సంరక్షణపై అవగాహన



వేములవాడఅర్బన్: మారుపాకలో ర్యాలీతీస్తున్న విద్యార్థులు



కోనరావుపేట: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం మారుపాక రైతు వేదికలో భూగర్భ జలాల నిర్వహణ, అభివృద్ధిపై అవగాహన నిర్వహించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో భూగర్భ జల సంరక్షణపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ హైడ్రోజియోలజిస్టు ఎనగంటి రవీందర్ అవగాహన కల్పించారు. అనంతరం ఆదర్శ రైతులను ఘనంగా సన్మానించారు. ఇక్కడ నీటి పారుదలశాఖ ఈఈ ఏ. అమరేందర్‌రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ జానకి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావు, భూగర్భజలశాఖ సహాయ హైడ్రాలజిస్ట్ ఎమ్. ప్రవీణ్ కుమార్, రైతులు తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నీటి ప్రాముఖ్యత, నీటి సంరక్షణపై అవగాహన నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ శివకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చందుర్తి: మండలంలోని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం నీటి సంరక్షణపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులను నీటి ప్రాముఖ్యతపై వివరించారు.ప్రధానోపాధ్యాయుడు జలేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అనిత, సంపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

కోనరావుపేట: ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంగూరి రంజిత్ అన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ చలో అసెంబ్లీకి తరలనుండగా రంజిత్‌తో పాటు బీఆర్‌ఎస్వీ నాయకులు చిట్నేని శివతేజరావు, చక్రాల వేణును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి నిరసనలు చేపట్టవద్దని వైస్ చాన్స్‌లర్ జారీ చేసిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలన్నారు.

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.23,108 కోట్లు మాత్రమే కేటాయించి చిన్నచూపు చూసిందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేటలో విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో బడ్జెట్ కేటాయింపులు అతి తక్కువగా ఉండడంతో విద్యారంగం నిర్వీర్యమైందన్నారు.ప్రస్తుత ప్రభుత్వం అదే వైఖరి పాటిస్తుందన్నారు. బడ్జెట్‌లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని కోరారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కోనరావుపేట: మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తాడు మల్లేశంకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ. 13 వేల చెక్కును మాజీ సర్పంచ్ మంతెన సంతోష్‌రెడ్డి అందజేశారు. ఇక్కడ జొర్రిగ మల్లేశం, రమేశ్, మాధవ రెడ్డి, మల్లయ్య, ప్రసాద్, రాజు తదితరులున్నారు.

### ముస్లింలకు ఇఫ్తార్

ఇల్లంతకుంట: హజ్రత్ అలీ షాహిద్ రోజు సందర్భంగా మండల కేంద్రంలోని ముస్లింలకు శనివారం రాత్రి ముస్లిం యూత్ క్లబ్ సభ్యులు ఇఫ్తార్ విందు నిర్వహించారు. కార్యక్రమంలో సమీర్, అశ్వక్, ఇమ్రాన్, అజ్మత్, సుమేర్, తదితరులు పాల్గొన్నారు.